## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** కంటి వెలుగు కార్యాక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ గురువారం తెలిపారు. ఇప్పటి వరకు 382628 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 179723 మంది పురుషులు, 202879మంది మహిళలు,11 ట్రాన్స్ జెండర్లు ఉన్నారని తెలిపారు. 39816 మందికి రీడింగ్ గ్లాసులు, 31441 మందికి ప్రిస్కైబ్డ్ అద్దాలు అవసరమని గుర్తించడం జరిగిందని అన్నారు. 311370మందికి ఎలాంటి కంటి సమస్యలు లేవని గుర్తించినట్లు తెలిపారు.ఇప్పటి వరకు 153 గ్రామపంచాయతీలలో, 59 మున్సిపాలిటీ వార్డులలో పూర్తిస్థాయిలో కంటి పరీక్షలు పూర్తిఅయ్యాయని, 49గ్రామపంచాయతీలలో ,17మన్సిపల్ వార్డులలో కంటి శిబిరాలు కొనసాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ నెల 25న సంగారెడ్డి నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ప్రత్యేకంగా సంగారెడ్డిలోని సెంట్ అంథోని డిగ్రీ కళాశాలలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియెగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ప్రకటనలో తెలిపారు.




## వామ్మో.. చిరుత పులి

**సిర్గాపూర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** సిర్గాపూర్ మండలంలో చిరుత పులి కల కలం రేపింది. నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ ఫారెస్టు సెక్షన్ పరిధిలోని ర్యాకల్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. గత సంవత్సరం నుంచి కడ్పల్ , నాగధర్, ఖాజాపూర్, సంజీవన్‌రావుపేట, కృష్ణాపూర్ వివిధ గ్రామాల అడవిలో చిరుత పులి తిరుగుతూ లేడ దూడలను ఆవులను చంపి తినేసింది. కొత్తగా ర్యాకల్ గ్రామానికి చెందిన బేగరి లింగయ్య తన వ్యవసాయ భూమిలో ఎప్పటిలాగే ఈ లేగ దూడలను రాత్రి పూట తన భూమిలో కట్టి ఉంచిన దూడపై తెల్లవారు జామున చిరుత పులిదాడి చేసి హతమార్చింది. ఉదయం వెళ్లి చూసే సరికి లేగ దూడను చిరుత తినేసి ఉంది. అది గమనించిన రైతు ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ఫారెస్టు సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించి చిరుత ఆనవాళ్లను గుర్తించారు. చిరుత సంచారంతో భయందోళన మధ్య వ్యవసాయ ం పనులకు వెళ్లాల్సి వస్తుందని రైతులు తెలిపారు. అధికారులు చ తమకు చిరుత భారీ నుంచి కాపాడాలని రైతులు అధిరారులకు విన్నవించారు.



కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసిల్దార్ పద్మావతి

### భూసమస్యల పరిష్కారంలో
## రెవెన్యూ అధికారులు

**హత్నూర, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** ధరణిలో నెలకొన్ని భూసమస్యలపట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే రైతుల నుండి వస్తున్న భూసమస్యల ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హత్నూర మండలంలోని వివిద గ్రామాల రైతులు మీసేవలో పెట్టుకున్న దరఖాస్తులను పరిష్కరించే నిమిత్తం, హత్నూర మండల అధికారులు సంగారెడ్డి కలెక్టర్ కార్యలయంలోనే విధులు నిర్వహిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. గ్రీవెన్‌సెల్‌లో పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి,వాటికి సంబందించి అవసరమైన వివిరాలను అక్కడే జతచేసి,కలెక్టర్‌కు ప్రతిపాదిస్తున్నారు. గురువారం హత్నూర తహసిల్దార్ పద్మావతి, ఆర్.ఐ.శ్రీనివాస్, సర్వేయర్ సంగీత,సిబ్బంది పాల్గోని భూసమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూన్నారు.

## అంధత్వ నివారనే లక్ష్యం : జడ్పీసీఈవో



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న జడ్పీసీఈవో శైలేష్

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని జడ్పీసీఈవో శైలేష్ తెలిపారు. గురువారం చిన్నశంకరంపేట మండల పరిధిలోని చందంపేట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత కంటి వెలుగు పథకం ప్రవేశపెట్టిందని, ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోని ప్రభుత్వం ఉచితంగా అందించే అద్దాలను తీసుకోవాలని అన్నారు. అలాగే దరిపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని మండల వైద్యాదికారి సాయిసిందూ, సర్పంచ్ సిద్దిరాంరెడ్డిలు పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రవీణ్, సర్పంచ్ శ్రీలత,తదితరులు ఉన్నారు.

## మల్లన్న సాగర్ కాలువ పనుల పరిశీలన



మల్లన్నసాగర్ కాలువ పనులను పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్‌రెడ్డి

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల పరిధిలోని కోర్విపల్లిలో ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్‌రెడ్డి మల్లన్న సాగర్ కాలువ తవ్వకాల పనులను గురువారం పరిశీలించారు. కాలువ పనులు పూర్తి అయితే జిల్లా రైతులకు నీటీ సమస్య ఇక ఉండదని, రాష్ట్ర పభుత్వం ప్రతిష్టాత్మాకంగా మల్లన్న సాగర్ కాలువ పనులను చేపడుతుందని, రైతుల సహకరించాలని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతుబందు మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డిలు ఉన్నారు.

## అట్టహాసంగా సిఎం కెసిఆర్ ట్రోఫీ ప్రారంభం

**పాల్గొనున్న 373 జట్లు, 6 వేల మంది క్రీడాకారులు**

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రతి యేటా మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ సంగ్రామం సీజన్-3 గురువారం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. క్రికెట్ ట్రోఫీలో 373 జట్లు, 6 వేల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. సిఎం కెసిఆర్ క్రికెట్ ట్రోఫీని పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, నిర్వహకులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్‌లు టాస్ వేసి మ్యాచ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు నేతృత్వంలో గత మూడు యేండ్లుగా క్రికెట్ ట్రోఫీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రోఫీలు క్రీడాకారులు ఉత్సహంతో పాల్గొని క్రీడ స్ఫూర్తిని చాటుతున్నారని తెలిపారు. సిఎం కెసిఆర్ ట్రోఫీకి ఇటీవల జాతీయ స్థాయిలో అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. యువత క్రీడ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.



టాస్ వేసి సిఎం కెసిఆర్ క్రికెట్ ట్రోఫీని ప్రారంభిస్తున్న దృశ్యం

# దక్షిణాది ధాన్యాగారం తెలంగాణ

### పొద్దు తిరుగుడు పువ్వుకు రూ.6400 మద్దతు ధర : మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షిణ భారత దేశ ధాన్యగారంగా రాష్ట్రాన్ని సిఎం కెసిఆర్ తీర్చిదిద్దారని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. దేశంలో వ్యవసాయం వృద్ధి రేటు 4 శాతం ఉంటే తెలంగాణలో 7.8 శాతం ఉందని అన్ని రంగాలలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. జిల్లా కేంద్రంలోని పత్తి మార్కెట్ యార్డులో గురువారం ప్రభుత్వ ఆధ్వర్యంలో పొద్దు తిరుగుడు పువ్వు కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పొద్దు తిరుగుడు పంట సాగు పెరిగిందన్నారు. పొద్దు తిరుగుడు పువ్వుకు రూ.6400 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 60 మెట్రిక్ టన్నుల పొద్దు తిరుగుడు పంట సాగు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ రామచంద్రరావు, డైరెక్టర్లు దరిపల్లి శీను, కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పత్తి మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

**కుట్లు, అల్లికలతో మహిళలకు ఉపాధి**

కుట్లు, అల్లికలతో మహిళలకు మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని 19వ వార్డు అరుంధతి కళ్యాణ మండపంలో జిల్లా ఎస్సీ కార్పోరేషన్, రెయిన్బో స్వచ్ఛంద సంస్థల సంయుక్త అధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మహిళల అర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకలు అమలు చేస్తుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా కుట్టు మిషన్ ప ంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగం నుంచి తొలగిస్తాం**

జిల్లాలో ఆయిల్‌ఫామ్ మొక్కలు విరివిగా నాటడం లక్ష్యంగా జిల్లా వ్యవసాయ, అయిల్‌ఫెడ్, ఉద్యానవన అనుబంధ సంస్థలు సమన్వయంతో కలిసి పని చేయాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు అదేశాలు జారీ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ కమిషనర్ హన్మంతరావు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌లతో కలిసి ఆయిల్‌ఫామ్ మొక్కలు సాగు ప్రగతి-పురోగతిపై ఆయన సమీక్షించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకై రైతులు డీడీలు కట్టి, డ్రిప్ నాటేందుకు జిల్లా వ్యాప్తంగా 1600 ఎకరాల్లో సిద్దంగా ఉన్నాయని మార్చి నెలలోపు మొక్కలు నాటించడం లక్ష్యంగా అధికారులు పని చేయాలన్నారు. అయిల్ ఫామ్ మొక్కలు నాటించే పూర్తిస్థాయిలో బాధ్యత వ్యవసాయ విస్తరణ అధికారులదేనని తెలిపారు. డ్రిప్ ఏర్పాట్లు చేయడంలో నిర్లక్ష్యం చేస్తే అయా కంపెనీలను బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. అయిల్ ఫెడ్ ఫీల్డ్ అఫీసర్లు, సిబ్బంది అయిల్ ఫామ్ మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగం నుంచి తొలగిస్తామన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన ప్రతి రైతుకు అయిల్ ఫెడ్ ద్వారా డైరీలు అందించాలన్నారు.

## ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనకు ముమ్మర ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయ ప్రాంగణంలో ఈ నెల 26న ఆదివారం పరంపర సౌజన్యంతో నిర్వహించు శ్రీదేవి నృత్యాలయ ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనకు ముమ్మర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులకు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశానుసారం పరంపర సౌజన్యంతో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేస్తున్న ఈ నృత్య ప్రదర్శన విజయవంతమయ్యేలా విధులు కేటాయించిన అధికారులు సమిష్టిగా, సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు కొనసాగుతుందని, ఈ కార్యక్రమానికి మంత్రి హరీష్‌రావుతో పాటు శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, మహిళా కమీషన్ చైర్ పర్సన్, ఆలయ చైర్మన్ తదితరులు పాల్గొంటారని అన్నారు. ఆహుతులందరూ సాయంత్రం 5.30 గంటల లోపు వచ్చేలా పరయవేక్షించాలని, అందుకనుగుణంగా స్టేజీ, లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వేయి మందికి పైగా వస్తారని, అందుకనుగుణంగా కార్యక్రమాలు తిలకించే విధంగా ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయాలని ఆర్డీవో సాయిరాం, ఆలయ ఈవో శ్రీనివాస్‌లకు సూచించారు. వాహనాల పార్కింగ్, బందోబస్తు ఏర్పాటు చేయాలని డీఎస్పీకి సూచించారు. ఇటీవలే ఏడుపాయ జాతరను ఘనంగా నిర్వహించుకున్నామని, అదే స్ఫూర్తితో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలన్ని విజయవంతం చేసేలా చక్కటి ప్రణాళికతో ముందుకు సాగాలని, సమయం తక్కువగా ఉన్నందున వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, పరంపర ప్రతినిధి శశి, ఆర్డీవో సాయిరాం, జిల్లా అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన జాతర ఉత్సవాలు



కేతకి సంగమేశ్వరుడికి లక్ష బిల్వార్చన పూజల దృశ్యం

**ఝరాసంగం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాలను పుర ష్కరించుకుని నిర్వహించిన జాతర ఉత్సవాలు గురువారంతో ఘనంగా ముగి సాయి. ఈ నెల 18వ తారీఖు నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభం అయిన విష యం పాఠకులకు విధితమే. జాతర ముగింపును పురష్కరించుకుని గురువారం పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారికి లక్ష బిల్వా ర్చన, స్వామి వారికి రుద్రాభిషేకం, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ఉత్సవాలను పురష్కరించుకుని ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా, అమృతగుండం శుభ్రంగా ఉండేలా తగు చర్యలు తీసుకుని భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేశారు. జాతర ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ శరత్ తన ధర్మపత్ని సమేతంగా, జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మా ణిక్‌రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) తదితర ప్రముఖులు ఆలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. ఉత్సవాలు ఘనంగా ముగిసేలా ఆలయ కమిటి చైర్మన్ నీలా వెంకటేశం, ఆలయ ధర్మకర్తలు, ఆలయ ఇఒ శశిధర్‌లు తమ వంతు సహకారం అందించారని చెప్ప వచ్చు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులతో ఆలయ అర్చకులు దిలీప్ జ్యోషి, శివప్రసాద్‌స్వామి, సంగయ్యస్వామిలు వేద మంత్రాలు వల్లిస్తూ భక్తులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఆర్థిక మంత్రికి జాతర ఆహ్వాన పత్రిక

**జహీరాబాద్(కోహీర్), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలో కొలువున్న శ్రీ రాచన్నస్వామి జాతర బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావుకు గురువారం బిఆర్ఎస్ నాయకులు ఆహ్వాన పత్రికను అందచేశారు. గురువారం హైద్రాబాద్‌లోని మంత్రి నివాసంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, నామ రవికిరణ్, ఆలయ ధర్మకర్త రాజు స్వామి, ఆలయ పూజారి జగదీశ్వర్ స్వామిలు మంత్రికి ఆహ్వాన పత్రికను అందచేశారు. మంత్రి జాతర ఉత్సవాలకు హాజరయ్యేందుకు సానుకూలంగా స్పందించినట్లు నాయకులు పేర్కొన్నారు.



మంత్రికి జాతర ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

# నిధుల మళ్లింపు కోసమే..అధికారుల విధులు

### శాశ్వత పనులకు సుస్తి.. నామమాత్రపు పనులతో మస్తీ

**పాపన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాలను పురష్కరించుకుని ప్రతి సంవత్సరం మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు నిర్వహిస్తూ ఉంటారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు లక్ష్యల సంఖ్యలో భక్తులు ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటూ ఉంటారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా భక్తుల సౌకర్యార్థం సౌకర్యాల ఏర్పాటు కోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తూ వస్తోంది. దేవుడు వరమిచ్చినా... పూజారి కరుణించని చందంగా ఆలయాభివృద్దికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నా శాశ్వత పనులు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని చెప్పవచ్చు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... ఏడుపాయల ఆలయానికి ఆయా రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుండటంతో ఆలయం దినదినాబివృద్ధి చెందుతూ వస్తుండటంతో ఆలయాన్ని ఏ గ్రేడ్ ఆలయంలోకి చేరింది. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో సఫలీకృతులు కాలేకపోతున్నారని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఆలయ పరిసరాల్లో విడిది గృహాలు, శాశ్వత మరుగుదొడ్ల, స్నానాల ఘాట్లు, విఐపి కాటేజీలు లాంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగా వినవస్తున్నాయి. ఆలయాభివృద్దికి, జాతర మహోత్సవాలకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను కొందరు అధికారులు దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వివనస్తున్నాయి. ఆలయానికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతో శాశ్వత పనులు చేయాలని జిల్లా కలెక్టర్, మెదక్ శాసన సభ్యులు పద్మాదేవేందర్‌రెడ్డిలు సమీక్షలు నిర్వహించి పనులను పురమాయిస్తున్నా కొన్ని శాఖల అధికారులు మాత్రం అధికారుల, శాసన సభ్యుల సూచనలు పెడచెవిని పెట్టడమే కాకుండా నామమాత్రపు పనులు చేపట్టి నిధులను దర్వినియోగం చేస్తున్నారు.

**జాతరలో విధులు.. బినామీలతో పనులు**

ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాలను పురష్కరించుకుని ఏడుపాయల్లో మూడు రోజుల పాటు నిర్వహించే జాతరను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నా శాశ్వత పనులు చేయకపోవడంతో పాటు బినామీలతో తాత్కాలిక పనులు చేయిస్తూ నిధులను దండుకుంటున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతో శాశ్వత పనులు చేపడితే ప్రభుత్వానికి నిధుల ఆదా కావడంతో పాటు భక్తులకు సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఆలయ ఆవరణలో మూడు రోజుల పాటు కొనసాగే జాతర ఉత్సవాలకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వస్తూ ఉంటారు. ఆలయ ఆవరణలో మంజీర పరవళ్ల తొక్కుతూ ఉండటం, చెక్ డ్యాంలు ఉంటంతో భక్తులు స్నానాలు ఆచరించేందుకు మంజీరాలోకి దిగుతూ ఉంటారు. అయితే భక్తులు ప్రమాదానికి గురికాకుండా ఉండేందుకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో 150మంది వరకు సిబ్బంది, గజఈత గాళ్లను ఏర్పాటు చేస్తూ వస్తున్నా ప్రమాదాలు మాత్రం ఆగడం లేదు. ఈ పార్యయం గజ ఈత గాడే ప్రమాదానికి గురై మృత్యుఒడిలోకి చేరుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఆలయ వారు భోజనాలు ఏర్పాటు చేసినా అధికారులు ఆ భోజనాన్ని స్వీకరించకుండా హోటళ్ల నుంచి భోజనాలు తెప్పించుకుని స్వీకరించడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

**నిధుల దుర్వినియోగానికే ఫొటో గ్రాఫర్లు**

జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఫోటో గ్రాఫర్లను ఏర్పాటు చేసినా అధికారులు మాత్రం నిధులను దుర్వినియోగం చేసేందుకు కొత్తగా వ్యూహం పన్నారు. జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారులు ఏర్పాటు ఫోటో గ్రాఫర్లు ఉండగా జాతర ఫోటోలు తీసేందుకు మరో ఫోటో గ్రాఫర్‌ను ఏర్పాటు చేయడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఆలయానికి మెదక్ శాసన సభ్యులు పద్మాదేవేందర్‌రెడ్డి హాజరయినా ఒక ఫోటోను కూడా తీయకపోవడం వారి పనితీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు.



ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నిర్మాణ పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

## ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నిర్మాణ పనుల పరిశీలన

**సదాశివపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నిర్మాణ పనులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ కాంట్రాక్టర్, అధికారులకు ఆదేశించారు. గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నిర్మాణ పనులను కలెక్టర్ శరత్ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. నిర్మాణ పనులు ఎందుకు ఆలస్యం అవుతు న్నాయని కాంట్రాక్టర్‌ను కలెక్టర్ శరత్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి నుండి పనుల్లో వెగం పెంచి పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించాలని కలెక్టర్ శరత్ కాంట్రాక్టర్, అధికారులకు ఆదేశించారు. ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నిర్మాణ మ్యాప్‌ను జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, ఇంజనీర్ రాజేష్, తహసీల్దార్ విష్ణు, ఆర్ఐ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధులపట్ల నిర్లక్ష్యం వహించిన ఎంపిఓలకు చార్జ్‌మెమోలు జారీ

**జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్**

**సంగారెడ్డి బ్యూరో, మనూర్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** విధులపట్ల నిర్లక్ష్యం వహించిన మనూర్ ఎంపిఒ అహ్మద్ హుసేన్, నారాయణఖేడ్ ఎంపిఒ పి.వెంకటేశ్వర్‌రెడ్డి, నారాయణఖేడ్ మండలం, రుద్రూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డిలకు కలెక్టర్ ఆదేశాల మేరకు చార్జ్‌మెమోలు జారీ చేసినట్లు జిల్లా పంచా యతీ అధికారి సురేష్ మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు, మానూర్ మండలం బోరంచ గ్రామపంచాయతీ కార్యదర్శి సాయన్నకు షోకాజ్ నోటిసు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

### రాబోయే ఎన్నికల్లో
## బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి**

**రామాయంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం నాడు రామాయంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు వ్యతిరేకి అన్నారు. అధికారం కోల్పోతామనే భయంతోనే కాంగ్రెస్ పై దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. హామీలు నెరవేర్చని ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అప్పులు చేస్తూ ప్రజలపై భారం వేస్తున్న ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందని ఆయన ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అధికార పార్టీలో ఆందోళన మొదలైందని, దీనితో అక్కడక్కడా కాంగ్రెస్ వారిపై దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. రామాయంపేట, మెదక్, నర్సాపూర్‌లో త్వరలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర ఉంటుందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేవలం రూ. ఐదువందలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరగుతుందని ఆయన పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి యాత్ర సందర్భంగా ఇస్తున్న హామీలను రేపు అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ రమేష్‌రెడ్డి పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పల్లె రాంచందర్‌గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అద్యక్షుడు మహేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రమణ, పట్టణ శాఖ అధ్యక్షుడు చింతల యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్ బొర్ర అనిల్ కుమార్, నార్సింగి మండల అధ్యక్షుడు గోవర్ధన్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, నాయకులు మధుసూధన్‌రెడ్డి, రమేష్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, మర్కు సతీష్ సాగర్, బొట్ల బాబు, ఉదయ్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.


రైతులకు స్రి ్పంక్లర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## రైతులు స్ప్రింక్లర్లను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** రైతులు స్ప్రింక్లరు సద్విని యోగం చేసుకోవాలని ఎంపిపి ఉపాధ్యక్షులు కీసర పాపయ్య, సర్పంచ్ కాల్వ ఎల్లయ్య అన్నారు. మండల పరిధిలోని మైలారంలో గురువారం 96 మంది రైతులకు స్ప్రింక్లర్ పైపులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు సహకారంతో, జడ్పీ చైర్మన్ వేలేటి రోజాశర్మ కృషితో రైతులకు స్ప్రింక్లర్ పైపులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ నముండ్ల రామచంద్రం, మండల యాదవ సంఘం అధ్యక్షులు కన్నబోయిన రాజుయాదవ్, బిఆర్ఎస్ నాయకులు హనుమయ్య, భాస్కర్, కుమార్, ఎల్లయ్య, రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం కంటి వెలుగు : ఆకుల రజిత


కంటి వెలుగును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** దేశానికే ఆదర్శం కంటి వెలుగు అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధ వారం పట్టణంలోని 17వ వార్డులో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరీక్షలకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కంటివెలుగు కార్యక్రమం అందరికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం అన్ని వార్డులతో పాటు గామాల్లోనూ ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుంకె రాజ మల్లయ్య, వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ వల్లపు రాజు, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డుకు ఎంపికైన ఈశ్వర్



ఆహ్వాన పత్రాన్ని అందిస్తున్న జాతీయ అధ్యక్షుడు

**అక్కన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** బహుజన సాహిత్య అకాడమీ బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డుకు అక్కన్నపేటకు చెందిన నారదాసు ఈశ్వర్ ఎంపికైనట్లు అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. హైదరాబాద్ జాతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాధాకృష్ణ మాట్లాడుతూ ఈశ్వర్ సిద్దిపేట, కరీంనగర్ జిల్లాలలో గ్రామీణ అభివృద్ధిలో ఉత్తమ సేవలు అందిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు క్షేత్రస్థాయిలో సాగు,సుస్థిరత,రైతు సంఘాల సాధికారతపై చేసిన కృషిని గుర్తించి అవార్డుకు ఎంపికచేయడం జరిగిందన్నారు. ఈనెల 12న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 6వ నేషనల్ కాన్ఫిరెన్స్‌లో ఈశ్వర్‌కు అవార్డు అందజేయడం జరుగుతుందన్నారు. కాన్ఫిరెన్స్‌కు హాజరుకావాలని ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమంలో అకాడమి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం గౌతమ్,రచయిత ముక్కెర సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ మహర్షి ఆలయ నిర్మాణానికి భూమిపూజ


ఆలయ నిర్మాణానికి భూమిపూజలో పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీశివభక్త మార్కెండేయ మహర్షి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి నిర్ణయించిన శుభముహూర్తంలో గురువారం ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల జయరాములు దంపతులు, ఎంపిటిసీ ఆంజనేయులుగౌడ్, పద్మశాలి సంఘం నర్సాపూర్ నాయకులు పాముల రమేష్, కంది ప్రభాకర్, వినోద్, మద్దెల గోపాల్‌రెడ్డి, సంఘం రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు నక్క ప్రభాకర్, ఉపాధ్యక్షులు నక్క పెంటేశ్, రెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ అశోక్‌గౌడ్, శేఖగౌడ్, సత్యాగౌడ్, ఏర్ల శేఖయ్య, బొందిలి శేఖర్, బి.వెంకటయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్‌ఫండ్

**కొమురవెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరమని బిఆర్ఎస్ నేత ఏర్పుల మహేష్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ముత్యం స్వామిగౌడ్‌కు సిఎం రిలీఫ్‌ఫండ్ మంజూరైన రూ.60 వేల చెక్కును గురువారం ఆయన లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ అందించడం జరుగుతుందన్నారు. రిలీఫ్‌ఫండ్ చెక్కును మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావు, జనగామ ఎమ్మెల్యే యాదగిరిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక

**కొల్చారం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. బాలల రక్షణకు, హక్కులకు ఎలాంటి భంగం జరగకుండా ఈ కమిటీ ద్వారా బాలలకు జీవించే హక్కు, రక్షణ, భాగస్వామ్యం, అభివృద్ధి చెందే హక్కులకు భంగం కలగకుండా చూడటం జరుగుతుంది. 18సంవత్సరాలలోపు బాల బాలికలు బాలలు ఎదుర్కుంటున్న సమస్యలైన బాల కార్మికులు, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, శారీరక,మానసిక వేధింపులు, బాలలతో భిక్షాటన, బాలికల పట్ల వివక్ష, లైంగిక వేధింపులు గ్రామంలో జరగకుండా చూసేందుకు ఈ కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలాంటి సమస్యల ఏవైనా వస్తే అందరం కలిసిగట్టుగా పని చేసి ఎలాంటి సమస్యలు రాకుండా అరికడతామని బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు.


నూతనంగా ఎన్నికైన బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు

# కిరాణాషాపులను బెల్ట్‌షాపులుగా మార్చిన ఘనత ప్రభుత్వానిదే

### దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు


మాట్లాడుతున్న రఘునందన్‌రావు

**రాయపోల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

గ్రామాల్లోని కిరాణా షాపులను బెల్ట్ షాపులుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లిందని, తెలంగాణ వచ్చినప్పుడు మద్యం ఆదాయం రూ. 7 వేల కోట్లు ఉండగా ఇప్పుడు రూ. 45 వేల కోట్లకు పెరిగిందని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు ఆరోపించారు. రాయపోల్ మండలం ఆనాజిపూర్ గ్రామంలో ప్రజాగోసా - బిజెపి భరోసా కర్నార్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 8 ఏళ్లుగా రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం అవినీతి పాలన కొనసాగిస్తుందని, దానిని అరికట్టెందుకే ప్రజాగోసా - బిజెపి భరోసా కర్నార్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక హామిలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కరన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ ఇళ్లు లేని కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితబంధు విషయంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని మాయ మాటలు చెబుతున్నారని, గ్రామాల్లోకి వెళ్లి రైతులను అడిగితే 10 గంటలు విద్యుత్ రావడం లేదంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధిపనులు జరుగుతున్నాయని తెలిపారు. ఆనాజిపూర్ గ్రామంలో ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అమలు చేయాలని డిమాండ్ చేసారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మాదాసు వెంకట్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, రాజాగౌడ్, మంకిడి స్వామి, నీల స్వామి, క్రిష్ణాగౌడ్, హరికృష్ణ, నరేష్ గౌడ్, వెంకట్ గౌడ్, రాజగౌడ్, గణేష్ పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

## రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్‌గా రొండ మల్లారెడ్డి

**శివ్వంపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం వైస్ చైర్మన్‌గా డాక్టరేట్ అవార్డు గ్రహీత రొండ మల్లారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు చీమ శ్రీనివాస్ గురువారం నియామక పత్రం అందజేయడం జరిగింది. సామాజిక సేవలతో పాటు ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన మల్లారెడ్డిని గుర్తిస్తూ ఈ నియామకం చేసినట్లు రాష్ట్ర కమిటీ నియామకపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రొండ మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం వైస్ చైర్మన్‌గా తనను నియమించడం పట్ల గర్వంగా ఉందని చెప్పారు. నూతనంగా నియామకమైన రొండ మల్లారెడ్డిని రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి కొత్వాల్ దయానంద్, ప్రధాన కార్యదర్శి పి. సురేందర్‌రెడ్డి, పి. శ్రీనివాస్‌గౌడ్, జంగ సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ పెంటం స్వామిలు అభినందించడం జరిగింది. 12వ తేదీన జరిగే ఉద్యమకారుల సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విజయవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకొని డిమాండ్‌లను నెరవేర్చాలని డాక్టర్ రొండ మల్లారెడ్డి అంటున్నారు.

## అందని ద్రాక్షగా దళిత బంధు

### -ఎంఎస్ఎఫ్ టీఎస్ మండల అధ్యక్షుడు పుర్ర మహేష్

**కొల్చారం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం అందని ద్రాక్షలా తయారైందని ఎంఎస్ఎఫ్ టీఎస్ మండల అధ్యక్షులు పుర్ర మహేష్ మాదిగ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేవలం మాటల్లో తప్ప చేతల్లో లేకుండా పోయిందన్నారు. దళిత బంధు ఇవ్వకుంటే వచ్చే ఎన్నికల్లో మాదిగలు రాజకీయ మలుపు తిరుగుతామన్నారు. ప్రతి ఒక్కరినీ చైతన్యం చేస్తామన్నారు. దళిత వాడల్లోకి వచ్చే నాయకులకు తగిన గుణపాఠం చెబుతామన్నారు.

## పుస్తెలు, మెట్టెల బహూకరణ

**మద్దూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లద్నూర్ గ్రామానికి చెందిన నిరుపేద వధువు వివాహానిమిత్తం గురువారం బహుజన్ సమాజ్ పార్టీ మద్దూరు మండల నాయకులు పాకాల ఇసాక్ అదేశాల మేరకు సామాజిక సేవకర్త మండల నాయకులు మారెళ్ల భాస్కర్‌రెడ్డి పుస్తెమట్టెలు అందజేశారు. భవిష్యత్‌లో మరిన్ని సేవకార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జీడికంటి సుదర్శన్, ఎంపిటిసి గుజ్జాల సమ్మయ్య, ధర్మారం సర్పంచ్ రవీందర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

**దుబ్బాక, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండల ఎస్ఐ గంగారాజు ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ బైక్ నడిపేవారు హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాల కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగిఉండాలని మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం నేరమన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు.

## పాలమాకుల శంభు దేవాలయంలో పూజలు

**న ంగునూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండలపరిధిలోని పాలమాకుల గ్రామంలోగల వెయ్యేళ్ల శంభు దేవుని గుడి పునర్ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో నిర్వహిస్తున్న పూజ కార్యక్రమాలు గురువారం నాటికి రెండె రోజు చేరుకున్నాయి. రెండో రోజు శంభు దేవుడిని బాలాలయ ప్రతిష్టలో భాగంగా పూజా కార్యక్రమంలో అవాయితా దేవత పూజ అవాయిత దేవత అవనం మహా స్నాపనం జలాధివాసం దాన్యాధివాసం పాదివాసం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అలయ పూజారి జనమంచి సీతారామ శర్మ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన డిఐఈవో

**దుబ్బాక, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సూర్య ప్రకాష్ గురువారం దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఇంటర్ ప్రాక్టికల్స్‌లో భాగంగా రెండో దఫాలో దుబ్బాక జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ తీరును అయన పరిశీలించారు. కళాశాలలో జనరల్, ఒకేషనల్ కోర్సులకు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షలు కొనసాగుతున్నాయని అయన తెలిపారు. ఇంటర్ బోర్డు నిర్ధారించిన తేదీల ప్రకారం సిద్దిపేట జిల్లాలో మూడు దఫాలుగా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సాగుతున్నాయన్నారు. 26 మార్చి రెండో తేదీ వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు. దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను అందుకు సంబంధించిన పత్రాలను రికార్డులను ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ డిఐఈవోకు వివరించారు. మార్చి 15 నుంచి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షలకు తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఐఈవో వివరించారు.


మాట్లాడుతున్న డిఐఈవో సూర్యప్రకాష్


కొమరవెల్లి మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బయటకు వస్తున్న ఐఎఎస్ అధికారులు

## స్వామివారికి ఐఎఎస్ అధికారుల ప్రత్యేక పూజలు

**కొమురవెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఐఎఎస్ అధికారులు గురువారం సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ అధికారులు అధికారులకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శన అనంతరం అధికారులకు తీర్థ ప్రసాదాలు అందించి అలయ అధికారులు, అర్చకులు ఘనంగా సత్కరించారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో పంచాయతీరాజ్ కమిషనర్ హన్మంతరావు, సౌమ్య, ప్రసాద్ ఉన్నారు.

## డ్రోన్ స్ప్రే పరికరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్


డ్రోన్ స్ప్రే పరికరాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్, రైతులు

**కోహెడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన డ్రోన్ (స్ప్రే)(పిచికారి యంత్రం)తో పిచికారిచేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని సర్పంచ్ గాజుల రమేష్ అన్నారు. మండల పరిధిలోని కూరెల్ల గ్రామంలో గురువారం డ్రోన్ స్ప్రే పరికరాన్ని రైతులకు కలిసి పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎకరానికి 750 ఎంఎల్ రసాయన మందు తక్కువ నీటితో డ్రోన్ స్ప్రే ద్వారా వచ్చే గాలివల్ల దోమ, క్రిమి కీటకాలు తొందరగా చనిపోయి రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. రైతులు డ్రోన్ స్ప్రేను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు తిరుపతి, బండారి నరేష్, రైతులు లావుద్య ధర్మయ్య, బండారి శ్రీనివాస్, చిట్యాల శ ంకరయ్య, బండారి కనకయ్య, అకుల రాజయ్య, చేపూరి ఐలయ్య, బండారి హనుమయ్య, బండారి రమేష్, అకుల బుచ్చిబాబు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సహాయం

**మర్కుక్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మంగళి అనసూయ గుండెపోటుతో మృతిచెందగా విషయంతెలుసుకున్న మండలప్రజాపరిషత్ అధ్యక్షుడు తండ పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మరాంచంద్రం బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం బాధితకుటుంబానికి రూ.5వేల ఆర్థికసహాయం అందజేశారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం


చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న సర్పంచ్ భాస్కర్

**మర్కుక్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):** మర్కుక్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారులకు సర్పంచ్ భాస్కర్ అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, ఏఎన్ఎం స్వప్న, ఆశ వర్కర్ లక్ష్మి, రంగ బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జెడ్‌పిటిసి పరామర్శ

**రాయపోల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అనాజీపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దుర్గారెడ్డి తండ్రి సంజీవరెడ్డి ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జెడ్‌పిటిసి లింగాయిపల్లి యాదగిరి వారి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు వెంకట్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాల్‌రాజుగౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ జగపతిరెడ్డి, మైనార్టీసెల్ అధ్యక్షుడు జాఫర్, మాజీ సర్పంచ్ రాంచంద్రం, నాయకులు స్వామి, రాంచంద్రం, రాములు, యాదగిరి, శ్రీధర్, రాజయ్య, వెంకట్, నారాయణ, భూమయ్య, స్వామి, భార్గవ్, గురుప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు పెరిగితేనే నిజమైన అభివృద్ధి

### మంత్రి తన్నీరు హరీష్‌రావు


సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

ప్రజల జీవన ప్రమాణాలు పెరిగితేనే నిజమైన అభివృద్ధి అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తా సమీపంలోని జిల్లా పరిషత్ కార్యాలయం అవరణలో రూ.25 కోట్లతో నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణానికి గురువారం శంఖుస్థాపన చేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. పట్టణ, గ్రామీణప్రాంత ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణంలో మంచి వసతులతో కూడిన మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం రెండో సమీకృత మార్కెట్ యార్డు నిర్మించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ రోడ్డులో పట్టణం విస్తరంగా విస్తరిస్తున్న నేపథ్యంలో సమీకృత మార్కెట్ యార్డుకు వెళ్లడానికి ప్రజలకు దూరం కావడంతో ప్రజాప్రయోజనార్థం, ప్రజల సౌకర్యార్థం పాత బ్లాక్ అఫీస్ స్థలంలో రూ.25 కోట్లతో మార్కెట్‌ను నిర్మిస్తే వేలాది మంది ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. మార్కెట్‌లో వెజ్, నాన్ వెజ్, ఫిష్ బ్లాక్‌లతో పాటు పూలు, పండ్లకు స్టాల్స్ ప్రత్యేకం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సమీకృత మార్కెట్ యార్డు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, బీఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, నాగార్జునరెడ్డి, కొండం కవిత, సాయి, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ కమిషనర్ హన్మంతరావు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్, అర్అండ్‌బి అధికారులతో పిఅర్ బీటీ రెన్యూవల్ ప్రగతి పనులు పురోగతిపై మంత్రి సమీక్షించారు. అలాగే సిద్దిపేట అర్బన్ మండల ప్రగతి అభివృద్ధి పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షించారు.


నూతన ఎస్ఐ శివకుమార్‌ను సన్మానించిన ఉప సర్పంచ్‌లు

## నూతన ఎస్ఐని కలిసిన ఉప సర్పంచ్‌లు

**నర్సాపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** నూతన ఎస్ఐ శివకుమార్ ను గురువారం నర్సాపూర్ మండల ఉప సర్పంచ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతల రక్షణ కల్పించేందుకు అందరి సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, రెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సీతారాంపూర్ గ్రామ ఉప సర్పంచ్ వినోద, కార్యదర్శి, పెద్దచింతకుంట గ్రామ ఉప సర్పంచ్ కడారి నాగరాజు, కోశాధికారి, గొల్లపల్లి ఉప సర్పంచ్‌గణేశ్‌గౌడ్, మండల ఉప సర్పంచ్‌లు ధన్‌సింగ్, కిషన్, మల్లేష్, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చేయూతనివ్వాలి : కౌన్సిలర్

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** పేదలకు చేయూతను అందించడంలో అనందం కలుగుతుందని కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ముర్షిద్‌గడ్డకు చెందిన గురిజాల రాధా, మల్లేశ ం కూతురు వివాహానికి స్వర్గీయ ధర్మవరం శకుంతల జ్ఞాపకార్థం పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను అదుకోవడానికి సంపన్నులు ముందుకు రావాలన్నారు. అలాగే కంచరి బజార్‌కు చెందిన వర్షిణి వివాహ నిమిత్తం పుస్తెలు, మెట్టెలు అందించారు. అయా కార్యక్రమాల్లో కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్, మాజీ కౌన్సిలర్ ధర్మవరం స్వప్న, సంతోషిమాత దేవాలయం ధర్మకర్త కాముని ప్రభాకర్, మనిదీప్‌రెడ్డి, గుండబోయిన కిరణ్, హరిబాబు, సంతు, బాబు, వెంకటేష్, కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఎంపిటిసి ఆర్థిక సహాయం

**అక్కన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండలంలోని నందారం గ్రామానికి చెందిన తాడూరి హేమలత కూతురు వివాహం గురువారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరైన రామవరం ఎంపిటిసి లింగాల శ్రీనివాస్ రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ హేమలత భర్త గత సంవత్సరం గుండెపోటుతో మరణించరని వారికి నలుగురు కూతుళ్లు ఉండగా అందులో రెండో కూతురు వివాహానికి ఈ సహాయం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగాల ఎల్లయ్య,టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగయ్య,రాజు,కృష్ణ,శివ,రాజు,అనీల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 10 విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

**పాపన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు గురువారం మైనంపల్లి స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో పరీక్ష కిట్ (పరీక్ష అట్ట, పెన్నులు, పెన్సిళ్లు తదితర) పంపిణీచేశారు. ఈ సందర్భంగా సేవా సమితి మెదక్ జిల్లా ఇన్‌చార్జి విశాల్‌రాజ్, బట్టి వేణు మాట్లాడుతూ ఎంఎస్ఎస్ఓ చైర్మన్ మైలంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పాఠశాలల బాగుకోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు వంశీ తేజ, సందీప్, రవి కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజాగౌడ్, కేజీవివి ఉపాధ్యాయులు రేణుక, మమత, శివలింగాగౌడ్, శివకుమార్, లోక్యా, నాగభూషణం, వెంకటేశం, హన్నన్, పాఠశాల వైస్ చైర్మన్ మంజుల, సంగమేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్త సోదరి వివాహానికి పుస్తెలు,మెట్టెలు అందజేత

**కొల్చారం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొంగోడ్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త ఉడుత శివకృష్ణ సోదరి వివాహానికి బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి చేతుల మీదుగా పుస్తె మెట్టెలు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, బూత్ అధ్యక్షులు వంజరి ఏగొండ, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి యానారం యాదగిరి, ఉడుత లక్ష్మయ్య, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయానికి రూ. 51 వేల విరాళం

**శివ్వంపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకర్గంలోని కొడిపల్లిలో ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికిగాను శివ్వంపేట మండల జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు పబ్బా మహేష్‌గుప్త రూ. 51 వేలను విరాళంగా నిర్వాహకులకు అందజేశారు. అదేవిధంగా చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మన్నె కృష్ణ కూతురు వివాహానికిగాను రూ. 5 వేలు పిల్లుట్ల గ్రామానికి చెందిన మన్నెగారి జయమ్మ, మల్లయ్య దంపతుల కూతురు భవాని వివాహానికిగాను రూ. 5 వేల అందజేయడం జరిగింది. అలాగే రెడ్యా తండాకు చెందిన బానోత్ నవీన్ అగ్నిపథ్ దేశ రక్షణ ఆర్మీలో ఎంపికైన విషయం తెలుసుకుని అతడిని సన్మానించి 5 వేల నగదును అందజేశారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే...

మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన మన్నె కృష్ణ కూతురు వివాహానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. అదేవిధంగా గూడూరు గ్రామానికి వెళ్లి రేషన్ డీలర్ వెంకటేష్‌గౌడ్ నూతన గృహప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. తౌర్య తండాకు చెందిన రాములునాయక్ కుమార్తె వివాహంలో పాల్గొన్న ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఉసిరికపల్లి శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు కృష్ణారావు, సర్పంచులు బాబురావు, చెన్నా నాయక్, బాలమణి నరేందర్, హరిజా నాయక్, పాపయ్య చారి, భీమనపల్లి మురళీ, కొత్తపేట వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోడలి ప్రాణం తీసిన బీరువా పంచాయితీ

**అక్కన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** అత్తా కోడలి మధ్య జరిగిన బీరువా పంచాయితీ కోడలి ప్రాణం తీసిన సంఘటన అక్కన్నపేటలో గురువారం జరిగింది. ఎస్ఐ తాండ్ర వివేక్ కథనం ప్రకారం అక్కన్నపేటకు చెందిన టేకుల మనీష, రమేష్‌లకు కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, బ్రతుకు దెరువు కోసం కొద్దిరోజులు హైదరాబాద్‌లో ఉండేవారని చెప్పారు. కాగా లాక్‌డౌన్ సమయంలో ఏ పని దొరకకపోవడంతో అక్కన్నపేటకు వచ్చి రమేష్ తల్లితండ్రులతో కలిసి ఉంటున్నారన్నారు. ఈ నేపధ్యంలో బుధవారం ఇంట్లో ఉన్న బీరువ విషయంలో అత్తాకోడలు గొడవ పడ్డారు. దీంతో మనీష మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని, మృతురాలి సోదరుడు ముత్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివేక్ తెలిపారు.

## కల్వర్టు గుంతలో పడి ఇద్దరు మృతి

**న ంగునూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కల్వర్టు గుంతలో పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాలమాకుల గ్రామ శివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు, రాజగోపాల్‌పేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుండారెడ్డిపల్లి గ్రామానికిచెందిన మద్దెల లక్ష్మణ్(44) బుధవారం రాత్రి సిద్దిపేట నుంచి బైక్‌పై గ్రామానికి వెళ్తుండగా పాలమాకుల గ్రామం దాటిన తర్వాత రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా ఏజీ కన్‌స్ట్రక్షన్ తవ్విన కల్వర్టు గుంతలో పడడంతో తలకు బలమైన గాయలు కావడంతో అంబులెన్స్‌లో సిద్దిపేట అసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. అలాగే గత రెండు రోజుల క్రితం పాలమాకుల గ్రామ శివారులో పెద్దమ్మ గుడి వద్ద ఏజీ కన్‌స్ట్రక్షన్ తీసిన కల్వర్టులో పొన్నాల మల్లేశం మిట్టపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి గుంతలో పడి గాయలకు గురై గాంధీ అసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించినట్లు ఎస్ఐ వివరించారు.



గాయపడిన జాతీయ పక్షిని అధికారికి అప్పగిస్తున్న యువకులు

## కుక్కల దాడిలో నెమలికి గాయాలు

**పుల్కల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** కుక్కల దాడి మనుషులపైనే కాదు పక్షలను వదలడం లేదు. కుక్కల దాడిలో చిన్నారులు మృత్యువాడ పడుతున్న విషయం పాఠకులకు విధితమే. జాతయ పక్షి కుక్కల దాడిలో గాయాలకు గురైన సంఘటన మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. జాతీయ పక్షి నెమలిని కుక్కలు కాటేయంతో నెమలి గాయాలకు గురికావడంతో ఎరిగే స్థితి లేక అక్కడే కుప్పకూలిపోయింది. విషయాన్ని గమనించిన గ్రామానికి చెందిన ఇందూరి మోహన్, ఫలిప్ చిన్న, యాసీన్ ఖాజా, హర్షద్, వీరారెడ్డి, శేఖర్‌లు విషయాన్ని అటవీ శాఖ అధికారికి ఫోన్ ద్వార సమాచారం అందించేందుకు యత్నించినా ఫలితం లేకపోవడంతో యువకులు పక్షితో పోలీసు ఠాణాకు చేరుకుని పోలీసు అధికారికి పక్షిని అందచేశారు.

## కంటి వెలుగు శిబిరాలు షురూ



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ వీరమణి

**చౌటకూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చౌటకూరు గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వ్యక్తి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కష్టయ్య సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సరిత భూపాల్‌రెడ్డి, పంచాయితీ వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

### మల్గి గ్రామంలో...



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ మారుతి యాదవ్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని మల్గి గ్రామంలో గురువారం కంటి వెలుగు రెండవ విడత శిబిరాన్ని గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఉపాధ్యక్షులు మారుతి యాదవ్ ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి వ్యక్తి తమ కండ్లను పరీక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శివానంద శ్రీపతి, ఉప సర్పంచ్ బేగం బీ, వార్డు సభ్యులు సిద్దారెడ్డి, విఠల్, పెంటమ్మ, రంగమ్మ, ఆత్మ కమిటి డైరెక్టర్ రాజు, శిబిరం మెడికల్ అధికారి, సిబ్బంది, అంగన్‌వాడి, ఆశావర్కర్లు డాక్టర్ నర్సింహా, మొగులయ్య, మార్త, ప్రదీప్, గోపిరాజ్, ముస్తఫా, సరళ, శశికళ, సుజాత, జగదేవి, లక్ష్మి, శివలీల, అనూష, సుకుమారి, వసంత, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని మెటల్‌కుంట, బసంత్‌పూర్ గ్రామాల్ల కొనసాగుతున్న ఉపాధి హామి పనులు వెంకట్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. కూలీలు చేస్తున్న పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఉపాధి హామి పనులు చేపడితే గ్రామానికి కలిగే ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల భవన నిర్మాణానికి భూమిపూజ



భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**గజ్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల భవన నిర్మాణానికి గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణంకు సహకరించిన సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విశ్రాంతి ఉద్యోగులు మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని శాలువాతో ఘనంగా సన్మానించారు. రవీందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, జయరాంరెడ్డి, రాజారామ్, కొండల్‌రెడ్డి, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

### కొత్త అసోసియేట్ కార్యక్రమాన్ని ప్రకటించిన ఏడబ్ల్యూఎస్

అమెజాన్ వెబ్ సర్వీసెస్ అమెజాన్.కాం సంస్థ భారతదేశంలో ఆధునిక డిజిటల్ నైపుణాలను వాడుతున్న పనివారు ఎక్కువ మంది ఉన్నారని విడుదల చేసిన అధ్యయనం చూపించింది. ఏడబ్ల్యూఎస్ మధ్యస్థాయి క్లౌడ్ పాత్రలలో ప్రవేశపెట్టడానికి మళ్లీ కొత్త అసోసియేషన్ కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ సదర్భంగా ముఖ్య ఆర్థిక వేత్త డాక్టర్ జొనతన్ రోథ్వేల మాట్లాడుతూ ఈ పరిశోధన డిజిటల్ నైపుణాలక, భారతదేశా నికి వ్యక్తిగతంగా సంస్థ పరంగా మ్యాక్రో ఎకనమిక్ స్థాయిలో ఎక్కువ ఆర్థిక విలువని ఇస్తుందని చూపిస్తుందన్నారు.

# ప్రజావాణిలో రైతుల ఫిర్యాదు

## గ్రామంలో ఆర్ఐ గ్రామస్థులతో పంచనామా

**సంగారెడ్డి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని మాయికోడ్ గ్రామంలోని రేవప్పయ్య ఆలయ స్థలం, భూమి వివాదంలో ఉన్నట్లు గ్రామ రైతులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు స్పందించారు. గురువారం గ్రామంలో తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ తాజోద్దిన్ గ్రామస్థులతో సమావేశమై పంచనామ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ తాజోద్దిన్ మాట్లాడుతూ గ్రామంలో పురాతనమైన రేవప్పయ్యాయ ఆలయం గ్రామ కంఠంలో ఉందని, ఆలయానికి వెళ్లేందుకు పురాతన కాలం నుంచి దారి ఉందని, రోడ్డు మార్గం సక్రమంగా లేకపోవడంతో రైతు రాములు అనుమతితో గ్రామస్థులు ఆలయానికి వెళ్లేందుకు మోరం వేసి దారిని ఏర్పాటు చేసుకున్నట్లు గ్రామస్థులు వివరించారన్నారు. పంచనామ నివేదికను తహసీల్దార్‌కు అందచేయనున్నట్లు ఆర్ఐ తాజోద్దిన్ వివరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు సుధాకర్, చంద్రకాంత్, శేరి సంగన్న, గాండ్ల రాజ్‌కుమార్, ఉమాకాంత్, మల్లికార్జున్, మంత్రి బస్వరాజ్, రేవపప్ప, నాగేందర్‌రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



భూవివాదంపై పంచనామ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు



చికిత్సలు చేయించుకుంటున్న ప్రజలు

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం

**జహీరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి ఆవరణలో గురువారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. జిబి గార్డెన్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆదఫ్ హోప్ వారి సౌజన్యంతో నిర్వహించిన శిబిరానికి 356 మంది పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని పరీక్షలు చేయించుకున్నారు. శిబిరానికి చేరుకున్న ప్రజలకు కంటి పరీక్షలు, దంత పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించున్న ప్రజలకు అవసరమైన మందులను, కంటి అద్దాలను ఉచితంగా సరఫరా చేశారు. పట్టణంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిబి గార్డెన్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు వేదదానం, కార్యదర్శి దేవదర్శన్, కోశాధికారి సామేల్, సెంట్రల్ చర్చ్ అధ్యక్షులు, కోశాధికారి వినయ్‌కుమార్, సభ్యులు రతన్‌రాజ్, సంపత్‌మోజస్, ఇజ్రాయిల్, సుందర్‌రాజ్, రాజారావు, డాక్టర్ కేనడి తదితరులు పాల్గొన్నారు.

## 10 ప్రత్యేక తరగతులను పరిశీలించిన ఏపీడి



పాఠశాల రికార్డులను పరిశీలిస్తున్న ఏపీడి భీమయ్య

**పాపన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకుంటున్న 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను మండల ప్రత్యేక అధికారి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి భీమయ్య గురువారం పరిశీలించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రత్యేక తరగతులకు సంబంధించి పలు విషయాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అంచదేస్తున్న మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను పలు విషయాలను అడగితెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాచారంలో విద్యార్థుల స్వయం పాలన



స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థుల దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని బాచారం గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులు గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా జనార్ధన్, డీఈఓగా నాగరాజు, ఎంఈఓగా మహేందర్, ప్రధానోపాధ్యాయులుగా లావణ్య, ఉపాధ్యాయులుగా స్వాతి, శ్రీదర్, శ్రీకాంత్, సాయి చరణ్‌లు వ్యవహరించారు. ఉపాధ్యాయులైన విద్యార్థుల పనితీరును పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు స్వప్న, గీత, మమతలు అభినందించారు.

## మేకలకు నట్టల నివారణ మందులు



మేకలకు మందులు వేస్తున్న ఎంపీపీ

**సిర్గాపూర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మండలంలోని బొక్కస్‌గామ్ గ్రామంలో గురువారం మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో మేకలు వడ దేబ్బకు గురి కాకుండా మేకలు ఆరోగ్యంగా ఉండాలని మేకల ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి ఉపయోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ్‌కుమార్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలి

**సదాశివపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
సంగారెడ్డిలో ఫిబ్రవరి 26న దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహ ఆవిష్కరణ, కురుమ సంఘం భవనం భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సదాశివపేట కురుమ సంఘం యువత అధ్యక్షులు సంగమేశ్వర్,గొల్లగూడెం సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునిగే నవీన్‌కుమార్ అధ్వర్యంలో గొల్లగూడెం గ్రామంలో గురువారం కురుమ సంఘం సభ్యులతో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కురుమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్, కిష్టయ్య, మల్లయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ఆవిష్కరణ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



నస్కల్‌లో బిజెపి కార్నర్ మీటింగ్ దృశ్యం

## నస్కల్ గ్రామంలో బిజెపి కార్నర్ మీటింగ్

**నిజాంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం రోజున బిజెపి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ఎన్నికల హామీలను విస్మరించారని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు రుణమాఫీ, నిరుద్యోగ భృతి విషయంలో విఫలం అయ్యారని, అదేవిధంగడా ప్రధానమంత్రి మోడీకి రైతుల పట్ల ఉన్న విధానం, రాష్ట్ర ప్రభుత్వం తాము చేస్తున్నామని చెబుతున్న గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమల్లో కేంద్రం వాటా ఉందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ఇంచార్జి నవాత్ రాజేంద్రప్రసాద్, నరేష్, మురళి, శంకర్‌యాదవ్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ కంటి వెలుగు పథకం ద్వారా కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పేద వర్గాల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం సరికొత్త పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సిఎం కెసిఆర్ ఆలోచన చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి సంకల్పంతో కంటి వెలుగు పథకాన్ని చేపట్టిందని, ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, గులాం అజీజ్, అయిత సత్యనారాయణ, వార్డు ప్రజలు, మెప్మా సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాడ్గే బాబా జయంతి వేడుకలు



గాడ్గే బాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**
గాడ్గే బాబా జీవితం దేశానికే స్ఫూర్తిదాయకమని జగదేవ్‌పూర్ మండల ఎంపిపి మెరుగు బాలేషంగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో గురువారం స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా జయంతి ఉత్సవాలను చాకలి అయిలమ్మ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని శేన్‌గావ్ అనే కుగ్రామంలో నిరుపేద రజక కుటుంబంలో జన్మించిన సంత్ గాడ్గే బాబా తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారని, స్వచ్ఛ భారత్ సృష్టికర్తగా మారి గ్రామాలను పర్యటిస్తూ పరిశుభ్రతకు పాటుపడ్డారని కొనియాడారు. కుల వివక్షతపై పోరాటం చేసి వందలాది పాఠశాలలను నిర్మించి నిరుపేదలకు విద్యాధానం చేసిన మానవతావాది గాడ్గే బాబా అన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల రజక సంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్, నాచారం ఆలయ డైరెక్టర్ బుద్ధ నాగరాజు, వార్డు సభ్యులు బుద్ధ చిన్న సత్యం, మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షుడు వి.శ్రీనివాస్, రాచమల్ల యాదగిరి, వెంకటయ్య, కోశాధికారి బాల్‌నర్సయ్య, రజక సంఘం నాయకులు ఎ.కనకయ్య, నర్సింలు, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ వెంకటనర్సింహ్మారెడ్డిని పరామర్శించిన మంత్రి హరీష్‌రావు

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండలకేంద్రానికి చెందిన వెంకటనర్సింహ్మారెడ్డి ఐఏఎస్ మాతృమూర్తి ఇట్టిరెడ్డి జానాబాయ్ ఇటీవల మృతిచెందడంతో విషయం తెలుసుకున్న మంత్రి హరీష్‌రావు ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి జానాబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటనర్సింహ్మారెడ్డికి మంత్రి హరీష్‌రావు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, స్థానిక సర్పంచ్ లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ బుద్ధ జ్యోతి మహేందర్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఆలేటి సంతోష్‌రెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, స్థానిక ఉపసర్పంచ్ బింగి మల్లేశం, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



వెంకటనర్సింహ్మారెడ్డిని పరామర్శిస్తున్న హరీష్‌రావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వనితారెడ్డి

## ప్రజలక్షేమం కోసం మంత్రి, ఎంపి నిరంతరం కృషి

**- అధికారం కోసం బిజెపి మాయమాటలు**

**మున్సిపల్ చైర్ పర్సన్ వనితభూంరెడ్డి**

**దుబ్బాక, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ప్రజల క్షేమం కోసం నిరంతరం అలుపెరగకుండా పనిచేసేది మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అని దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్ పర్సన్ వనితారెడ్డి, వార్డు కౌన్సిలర్లతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మంత్రి హరీష్ రావు సహారంతో ఎంపి ప్రభాకర్ రెడ్డి దుబ్బాకను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంటే అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే రఘునందన్ రావు మతి భ్రమించిందని ఆరోపించారు. రాజకీయ అధికారం కోసం ప్రజలకు మాయ మాటలు చెప్పేది బిజెపి పార్టీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. ఎమ్మెల్యే పూటకో మాట చెప్పుకుంటు దుబ్బాకలో రాజకీయం చేస్తున్నారన్నారు. దివంగత ఎమ్మెల్యే రామలింగా రెడ్డి ఉన్నప్పుడే దుబ్బాకలో రెండు పడకల గదులు, 100 పడకల ఆసుపత్రి వంటి నిర్మాణ పనులు జరిగాయని ప్రారంభ సమయానికి రామలింగారెడ్డి ఆకాల మరణం చెందడం జరిగిందన్నారు. మంత్రి, ఎంపి కృషితో రెండు పడకల ఇండ్లను, 100 పడకల ఆసుపత్రి, నూతన బస్టాండ్ వంటి అభివృద్ధి పనులను ప్రారంభించుకోవాడం జరిగిందన్నారు. ఎంపి ప్రభాకర్ రెడ్డి దుబ్బాకని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కుట్రపూరిత రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే గెలిచినప్పటి నుండి నేటికి కేంద్రం నుండి ఒక్క రూపాయి తీసుకువచ్చి దుబ్బాక అభివృద్ధికి ఖర్చు పెట్టింది లేదు కాని మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయని విమర్శించారు. అబద్దల హామీలతో ఎమ్మెల్యేగా గెలిచారని, గద్దెదించడానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. వచ్చె ఎన్నికల్లో దుబ్బాకలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణబాలకిషన్‌గౌడ్, కౌన్సిలర్లు దేవుని లలిత, కురపాటి బంగారయ్య, ఆస యాదగిరి, ఆస స్వామి, దుబ్బాక బాలకిషన్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, పల్లె రామస్వామి, నంద్యాల శ్రీకాంత్, గన్నె భూంరెడ్డి, దోమ్మట భూపాల్, గోనెపల్లి సంజీవరెడ్డి, పడాల నరేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌పార్టీ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:**
హత్నూర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు,హత్నూర మాజీ సర్పంచ్ భర్త మహంకాళీ నాగేష్ కుటుంభాన్ని గురువారం నర్సాపూర్ శాసన సభ్యులు సి.హెచ్.మదన్‌రెడ్డి పరామర్శించారు.మహాంకాళీ నాగేస్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో గామపడి చికిత్స పోందుతూ ఇటీవల మృతి చెందాడు.ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,బాదిత కుటుంభాన్ని పరమర్శించి వారి కుటుంభానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తో పాటు,ఎంపిపి నర్సింలు,మండల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి,సర్పంచ్ వీరస్వామీగౌడ్, బిఆర్ఎస్ నాయకలు ఆకుల కిష్టయ్య, ఆశయ్య,నర్సింహ్మారెడ్డి, కిషోర్,నవీన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## హరితహారం నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులకు షోకాజ్ నోటీసులు



ఎండిపోయిన మొక్కలను పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:**
ఝరాసంఘం మండలం మాచనూర్ గ్రామపంచాయతీ కార్యాదర్శిని సస్పెండ్‌చేసి, ఫీల్డ్‌అసిస్టెంట్‌ను టర్మినెట్ చేసినట్లు జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం ఝరాసంగం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎ.శరత్ దారిలో మాచనూర్ గ్రామంలో ఎమెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు.ప్లాంటేషన్ నిర్వాహణ సక్రమంగా లేకపోవడంతో మొక్కలు ఎండిపోయి, మొక్క లకు నీళ్ళు పట్టకుండా వేర్లు పైకితెలి ఉండటం,మొక్కలు పడిపోయి ఉండటం మొక్కకు సపోర్ట్‌గా పెట్టిన కర్రలు విరిగిపోయి ఉండటాన్ని చూసిన కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో హరితహరం చేపడితే డబ్బులన్ని వృదా చేస్తూ ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు బాద్యులైన ఎంపిడిఒకు షోకాజ్ నోటీస్, ఎంపిఒకు చార్జిమెమూ జారీ చేసినట్లు ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవం

**సదాశివపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
దత్తాత్రేయుని కృపతో సల్లంగా ఉండాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాజా మాజీ కౌన్సిలర్ ఓదెల మాణిక్‌రావు అన్నారు. గురువారం దత్తాత్రే మూడవ వార్షికోత్సవ ఉత్సవాలు ఆలయ కమిటి పెద్దలు చిదానందం అధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8గంటలకు సామూహిక కలశాల ఊరేగింపు నిర్వహించారు. 10గంటలకు గీతా పారాయణం అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ, సాయంత్రం 7గంటలకు స్వామి వారి ఉత్సవ విగ్రహంతో పల్లకి సేవ డప్పు వాయిద్యాలు, భజన కార్యక్రమం ద్వారా పురవీధుల మీదుగా దత్తాత్రేయుని నామస్మరణ చేసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. ధార్మిక కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లక్ష్మయ్య, ప్రభు, చంద్రశేఖర్, విజయ్‌కుమార్, మనోహర్, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, స్వామి, భక్త బృందం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

**నర్సాపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** విద్యార్థులు కూర్చొని చదువుకునేందుకు ఒక సంస్థ నుండి ప్రభుత్వ పాఠశాలకు బెంచీలు వస్తే ఆబెంచీలను తీసుకొచ్చే పనులు విద్యార్థులతో ఉపాధ్యాయులు చేయిస్తున్నారని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు బైల్‌పాటి శ్రీకాంత్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులు చదువుతున్నారు. ఈమేరకు ఒక సంస్థ నుండి ఈ పాఠశాలకు విద్యార్థులు కూర్చొని చదువుకునేందుకు బెంచీలు రాగా అక్కడే చదువుకుంటునక్న విద్యార్థులతో బయిటి నుండి వచ్చిన బెంచీలను క్లాస్ రూమ్ లోకి తీసుకు వచ్చేందుకు పనులు చేయిస్తున్నారు. పాధ్యాయులు విధ్యా ర్థులు పాఠాలు చెప్పేది పోయి విద్యార్థులచే పనులు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. విద్యార్థులచే పనులు చేయించడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు.